1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చండూరు

ఏఐఎస్ఎఫ్‌క్యాలెండర్‌ను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చిలుకూరి వెంకటరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్ ,మండల కార్యదర్శి కురపాటి పరమేష్, నాయకులు సిహెచ్ హరికృష్ణ, పల్లె చరణ్, రాజు, అజయ్, నిఖిల్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నాంపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు మంగళవారం మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వీఓఏలను ఐకేపీ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి వీవోఏ ల మండల అధ్యక్షురాలు ఎస్ కే సైదా బేగం, కొమ్ము. మమత, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

- యూఐడీ కార్డు ఉంటేనే పథకాల వర్తింపు
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందించేందుకు అసంఘటితరంగ కార్మికులందరికి అవగాహన కలిపించి SHRAM పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కార్మిక శాఖ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ పథకం ద్వారా చేరిన ప్రతి అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు) ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, కింద రూ. 2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమాఉచితంగా కల్పించనున్నట్టు చెప్పారు.ప్రభుత్వం అసంఘటితరంగ కార్మికులనుద్దేశించి చేసే పథకాలు, విధానాలకు ఈ డేటాబేస్‌ను ప్రామాణికంగా తీసుకోనున్నట్టు తెలిపారు. అర్హులైన వారు గ్రామ,వార్డు సచివాలయం లోని సమీప కామన్ సర్వీస్ సెంటర్ లలో నమోదు చేసుకోవాలని,నమోదు చేసుకున్న వెంటనే యుఏఎన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశం లో కార్మిక శాఖ డిసి.రాజేంద్ర ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.



ప్రజల అవసరాల మేరకు మున్సిపాలిటీల్లో అభివృద్ధి : కలెక్టర్

ప్రజల అవసరాల మేరకు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ లు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రారంభించాల్సిన పనులు, ప్రతిపాదిత పనులు, బడ్జెట్, తదితర అంశాలపై కలెక్టర్‌సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్లో ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, వైకుంఠధామాలు, ధోబి గాట్స్, ఎల్ఈడి లైట్స్, రోడ్ డివైడింగ్, జంక్షన్లు, పారిశుద్ధ్య సేకరణ వాహనాలు, మిషన్ భగీరథ, సీసీ రోడ్స్, డ్రైనేజ్ పనుల పురోగతి పై చర్చించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, నల్లగొండ ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ రవి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ.కందుకూరి వెంకటేశ్వర్లు, ఈఈ.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెంటిమెంట్‌తో రాజకీయం చేస్తున్న మోడీ

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

సెంటిమెంట్‌తో మోడీ రాజకీయం చేసి లబ్ధిపొందాలని చూస్తున్నాడని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టడంతో పాటు సెంటిమెంట్లు తెరపైకి తీసుకువచ్చి రాజకీయంగా లబ్ది పొందుతున్నారని విమర్శించారు. మోడీ జిమిక్కులను ప్రజలు గ్రహించాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక ,రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, యాజమాన్యాలకు ఉపయోగపడుతుందని అన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కోరుకుంటున్నారన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బందు ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, మల్లు గౌతమ రెడ్డి, బావండ్ల పాండు,పాదూరి శశిధర్ రెడ్డి, తిరుపతి రామూర్తి ,రెమడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీను, జట్టంగి సైదులు,నాయకులు పగిడోజు రామూర్తి, పాదురి గోవర్ధన,పాపానాయక్, సత్యనారాయణ రావుపాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

నవతెలంగాణ- అడవిదేవులపల్లి

మండలంలో మంగళవారం ముదిమాణిక్యం, బాల్నేపల్లి, అడవిదేవులపల్లి గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను మిర్యాలగూడ ఏడిఏ పోరెడ్డి నాగమణి స్థానిక వ్యవసాయ అధికారి బి.కళ్యాణ్ చక్రవర్తి తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ డీలర్లు అందరూ కూడా తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్స్ నిర్వహణ చేయాలని, ఎరువుల నిల్వలను పొందుపరచాలని ఆదేశించారు. . ఈ కార్యక్రమంలో ఏఈఓ లు నరేష్, మహేష్ నాయక్ మరియు డీలర్లు జడ బాలకోటి,కోటి, నాగేశ్వరరావు, తెంపెల్లి శివయ్య, తల్లం కృష్ణ, బొచ్చు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎంజీయూలో వివిధ శాఖలకు అధికారుల నియామకం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కు నూతన సెక్రటరీగా డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్‌ఫర్మేటిక్స్ అధ్యాపకులు, కె హరీష్ కుమార్ ను, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకురాలు డా జి లక్ష్మీ ప్రభను, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ గా రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా వై ప్రశాంతిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. వీరు ఒక ఏడాది పాటు ఆయా శాఖలకు సేవలు అందించనున్నారు. తమ సహచర అధ్యాపకులను ఉన్నత స్థానాల్లో నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

శ్రీకృష్ణవేణి హై స్కూల్‌లో ఉచిత విద్య

- అంజలి ఫౌండేషన్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ మట్ట చెన్నయ్య గౌడ్



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

అంజలి ఫౌండేషన్ , శ్రీ మట్ట ఎల్లయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో శ్రీకృష్ణవేణి హై స్కూల్ ఎల్లారెడ్డిగూడెం (చెరువుగట్టు) వచ్చే విద్యా సంవత్సరం 2024 -25 నుండి 8 9 10 వ తరగతి చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్యను అందించనున్నట్టు ఆ సంస్థ చైర్మెన్‌శ్రీ కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ ". మట్ట చెన్నయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఏడు ,ఎనిమిది ,తొమ్మిదవ తరగతి చదువుతున్న తల్లి తండ్రి లేని విద్యార్థులు ఎవరైనా ఉంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నెంబర్ 91333 18951 సంప్రదించాలని పేర్కొన్నారు.

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -వేములపల్లి



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కేవీపీఎస్ క్యాలెండర్ ని ఎస్సై విజయ్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోడి రెక్క రాధిక,జిల్లా నాయకులు శ్యాం కుమార్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి బొల్లంపల్లి రవి, అధ్యక్షులు కొదమగుండ్ల వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెమడాల బిక్షం, గీతా సంఘం మండల నాయకులు వడ్డెగాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -నకిరేకల్

టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరిస్తుం దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల రామ్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు పోతుల వెంకటనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కోట మల్లయ్య ఎస్ మురళి, ప్రతినిధులు సిహెచ్. సత్యనారాయణ, పి రామలింగయ్య, వై ఎల్లయ్య, ఏ వెంకన్న, బి ఆంజనేయులు పాల్గొన్నారు.



దంతసంరక్షణపై అవగాహన

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

స్థానిక కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో వారు ప్రపంచ ప్రోస్తోడొంటిస్ట్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు దంతసంరక్షణ గురించి, దంతాలను ఎలా కాపాడుకోవాలి, పాడైన దంతాలను ఎలా పునరుద్ధించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రజలకు కృత్రిమ దుసెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.మహేష్.పి,ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రొ. డా. అనులేఖ.సి.కె, హెచ్. ఓ.డి, ప్రోస్తోడొంటిక్స్, ప్రొ. డా. సుధీర్, ప్రాస్తో విభాగం , సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ - నాంపల్లి



మండలంలోని కేతపల్లి, మెల్లవాయి, ఫకీర్ పురం, సుంకిశాల, చల్లవానికుంట గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. బండ తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పగిడిపల్లి నుండి పాటిమీదిగూడెం వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2కోట్ల 93 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. పసునూరు, నరసింహులగూడెం గ్రామాల్లో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో నాంపల్లి ఎంపీపీ ఏడుశ్వేత రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కోరే హేమలత యాదయ్య, గుండెబోయిన మైసమ్మ నారాయణ, అందుగుల కవిత యాదయ్య, భాష్పాక రాములు, రాపోతు దేవేంద్ర సత్యనారాయణ, పోగుల దివ్య గోవర్ధన్ రెడ్డి, అంగిరేకుల పాండు, రేవల్లి సుధాకర్, ఏరెడ్ల సంజీవరెడ్డి, ఏరెడ్ల నారాయణరెడ్డి, అబ్బనబోయిన చంద్రమౌళి, బల్గూరి విష్ణువర్ధన్‌సాగర్, ఎంపీటీసీలు అన్నేపాక సరిత కిరణ్, పసునూరి రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, కత్తి రవీందర్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషు కుమార్, పిఆర్ఏఈ సతీష్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఎలక్ట్రిసిటీ ఏఈ శివప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, ఇస్రత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

నవతెలంగాణ -కట్టంగూరు

జనవరి 24 ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నల్గొండ యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన కట్టంగూరు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. టెట్ తప్పనిసరి అయితే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి ప్రమోషన్లకు అవకాశం కల్పించాలని కోరారు. వచ్చే వేసవి సెలవుల్లో ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, సీనియర్ నాయకులు నర్రా సరళ ఉన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.



ఉచిత మెగా పశు వైద్యశిబిరం

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పులిచర్ల గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దాసరి సైదమ్మ నాగయ్యమండలం పశు వైద్యాధికారులు పిట్టల చంద్రబాబు, సాయి కార్తిక్ లు ప్రారంభిచారు.ఈ శిబిరంలో 100 పశువులకు,గర్భకోశవ్యాధులకు,నట్టల నివారణకు 150 దూడలకు, రైతులకు లింగ నిర్ధారిత ఉపయోగాలపై అవగాహన కల్పించారు. .పాడి పశువులకు పశుగ్రాస ఆవశ్యకత మీద రైతులకు వివరించారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- అడవిదేవులపల్లి



వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ బాలాజీనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల పరిధిలోని వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న పనులపై, పూర్తి చేసిన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం పట్టణానికి దూరంగా,ఉన్నందున ఇక్కడి ప్రజలకు విద్య వైద్యం విషయంలో ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు.. రాబోయే వేసవి కాలంలో మంచి నీటికి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాల్లో కరెంట్ కోత కూడా అధికంగా ఉంది . దానికి కూడా తొందరలో చెక్ పెట్టాలన్నారు. గ్రామస్థులు విన్నపం మేరకు వీలైన త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్, ఎంపీడీవో షరీఫ్, ఎమ్మార్వో సురేష్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీ పేర్ల లింగయ్యవివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -మిర్యాలగూడ



క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు జాతీయ స్థాయిలో జరిగే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టులో రెండో దశలో జరిగే పరీక్షలకు అర్హత సాధించారు. పాఠశాలకు చెందిన పామోజు సాత్విక్ పదో తరగతికి చెందిన మందడి శ్రీజ ఏడో తరగతి చెందిన నేహా శ్రీ ఆరో తరగతి చెందిన మధుమితలకు ?1000 నగదు తో పాటు బంగారు పతకం మెరిట్ సర్టిఫికెట్లు గెలుపొందినట్లు పాఠశాల ఆర్ ఐ ప్రిన్సిపాల్ సుజిత తెలిపారు. వీరితోపాటు పాఠశాలకు చెందిన 41 మంది విద్యార్థులు మెడల్స్ 112 మంది మెరిట్ సర్టిఫికెట్ గెలుపొందినట్టు తెలిపారు . మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమెతోపాటు డీజీఎం సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్ కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్ సత్యనారాయణ వీరయ్య ,ఉపాధ్యాయులు అభినందించారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నేతాజీ 128వ జయంతి సందర్భంగా మంగళవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగి రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు. చెన్నబోయిన నరసమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు. టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, జిల్లా నాయకులు. మేకల గిరి, మహిళా విభాగం. దుర్గమ్మ, ఫాతిమా, రూప శ్రీ, రోజా శ్రీ, నసీర్, సమీర్, వినయ్, సుధాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ స్కూల్ లో...

నేతాజీ ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ లోని నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో పట్టణంలోని గాంధీనగర్ నేతాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ జీవిత చరిత్ర పై ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు నేతాజీ హై స్కూల్ వ్యవస్థాపకులు శ్రీపతి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, హెచ్ఎం బీమ్లు టీచర్లు నూరి, అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, శిరీష, వెంకన్న, శోభా, సత్యం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్యగౌడ్ అధ్యక్షతన సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్యగౌడ్ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ టి.వెంకటరమణ ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ ఈ రామ్ రెడ్డి, యన్ యస్ యస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య ,యన్ యస్ యస్ యూనిట్ టు ప్రోగ్రామ్ ఆఫీసర్ జె నరేందర్ రెడ్డి ,బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పట్టణంలోని బీసీ వసతి గృహంలో ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, భూపతి నరేష్, కుమ్మరికుంట్ల సుధాకర్, రాంబాబు యాదవ్, గోపి, వంశీ, శివ, మురళి, రవితేజ, సందీప్, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ పాత్ర వెలకట్టలేనిదని జనగణమన ఉత్సవసమితి అధ్యక్షుడు అధ్యక్షుడు కర్నాటి విజయ్ కుమార్, నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజి కి చెందిన ఆజాద్ హిందుఫౌజ్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గేడ్ అన్నారు. అదనపు ఎస్పి విఠల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జనగణమన ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, సహాయ అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పరాక్రమ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి యూనివర్సిటీ రిజిస్టార్ ఆచార్య అల్వాల్ రవి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శక్తి యుక్తుల నిండిన యువతను పోగుచేసి ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశారన్నారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రసంగించారు. సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ వై నాగార్జున, డా కళ్యాణి, డా వై ప్రశాంతి, అమరేందర్, రవీందర్ రెడ్డి, సప్రీన్, డా శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మున్సిపాలిటీలోని 5వ వార్డు సంతోష్ నగర్లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘము అధ్యక్షుడు చిర్రబోయిన కృష్ణ, మాజీ అధ్యక్షుడు కడారి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సాగర్ల మహేష్, నారగోని శ్రీను, కడారి చిన్న వెంకన్న, రాధారపు గిరి, కొత్తపల్లి నవీన్, ఎడ్ల మురళి, కొల్లోజు శ్రీకాంత్, చింతపల్లి మల్లేష్, నామని చిన్న, గుండెబోయిన శివసాయి, కసిరెడ్డి రాజు, బుస్స కిట్టు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఎస్ శ్రీనయ్య కొర్రలోకియా నాయక్ ,శ్రీపతిరావు, ఎబినైజర్ ,జగదీశ్వర్, దేవకుమార్, నల్ల నరసింహ, సూర్య నాయక్, చంద్రయ్య జనార్ధన్ రెడ్డి ,అశోక్ రెడ్డి, లింగారెడ్డి, నీరజ, సరస్వతి ,ఉమామహేశ్వరి, రమాదేవి, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామం లో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ,నాయుడుపాలెం సర్పంచ్ కేతావత్ చంద్రకళ కిరణ్, చల్మారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కొరేపాక పెద్ద మారయ్య,వేమాల మల్లికార్జున్ రావు,తెలగంశెట్టి అప్పారావు,కందుల శ్రీనివాసరెడ్డి,మేగావత్ నర్సింహ,బాణావత్ కృష్ణ,మద్దిమడుగు ప్రవీణ్,కత్తుల మల్లారెడ్డి, షేక్ భాషా,మేగావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అలుగుమత్తడికి మరమ్మతులు చేయించాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో పెద్ద చెరువు అలుగు మత్తడికి మరమ్మతులు చేయించాలని కోరుతూ రైతు గాదరబోయినలింగయ్య తిరుమలగిరి ఇరిగేషన్ శాఖ,తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి పెద్దచెర్వు అలుగు పక్కన సుమారుగా 30 ఫీట్ల వెడల్పుతో 15 ఫీట్ల లోతుగా ఒక పెద్ద గోయి ఏర్పడినదన్నారు. వానాకాలం చెరువు నిండినప్పుడు అలుగు ప్రవహించి నప్పుడు ఆ నీటి ప్రవహానికి క్రమేపి అలుగు తెగే ప్రమాదం ఉందన్నారు.లుగు తెగితే చాలా పంట పొలాలు నాశనం అవుతాయని, రైతులు ఇబ్బందులు తప్పవన్నారు.ఈ విషయంపై రెండు మూడు సందర్భాల్లో చెరువు కింది రైతులందరూ కలిసి దరఖాస్తురూపంలో తెలియజేశామన్నారు.



బీజేపీ మత రాజకీయాలను తిప్పి కొట్టండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపీ మత రాజకీయాలను తిప్పి కొట్టి భారత లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మండలపరిధిలోని భక్తాలపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నడూ లేని కారణంగా దేశాన్ని మత ప్రాతిపదికన బీజేపీ ప్రభుత్వం చీల్చే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు.ప్రధాని మోడీ మత రాజ కీయాలను రానున్న కాలంలో ప్రజా స్వామికవాదులు ఖండించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీనియర్ నాయకులూ గోపాలదాస్ శ్రీరాములు, శాఖ కార్యదర్శి నెమ్మాది పీరయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మాది ఆడివయ్య, ఇరుగు రమేష్, సైదులు, కిరణ్, రామకృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్‌చందమల్ల జయబాబుపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మంగళవారం నెగ్గిందని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు.ప్రిసిడెంగ్ ఆఫీసర్‌గా ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస పరీక్షకు 16 మంది సభ్యులు ఉండగా వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి తన పదవికి రాజీనామా చేసిన విషయం విధితమే.ఎక్స్‌అఫీషియల్ సభ్యులుగా ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, శేరి సుభాష్‌రెడ్డి, చైర్మెన్ చందమల్ల జయబాబు గైర్హాజరు కాగా 13 మంది సభ్యులు హాజరయ్యారు. 13 మంది సభ్యుల గాను అవిశ్వాసానికి మద్దతుగా 13 మంది మద్దతు పలకడంతో అవిశ్వాసం నెగ్గినట్టుగా ఆర్డీఓ ప్రకటించారు.బీఆర్ఎస్ విప్ జారీ చేసినప్పటికీ ఆపార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు లలితా భరత్, వేమూరి నాగవేణి, తాళ్లూరి సాయిరాం, సీపీఐ(ఎం)కు చెందిన కొదమగుండ్ల సరిత, కాంగ్రెస్ కు చెందిన తొమ్మిది మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు పలికారు. దీంతో అవిశ్వాసం నెగినట్లుగా ప్రిసిడెంగ్ ఆఫీసర్ ప్రకటించారు. తదుపరి నూతన చైర్మెన్, వైస్‌చైర్మెన్ల ఎన్నికలకు సంబంధించి కలెక్టర్ త్వరలో ప్రకటించనున్నారు.





అవినీతి ఇన్‌చార్జి కమిషనర్‌ను తొలగించాలని ధర్నా

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దండు శ్రీనివాసును తొలగించి, పర్మినెంట్ కమిషనర్‌ను నియమించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ కార్యాలయం ఎదుట బైఠాయించి దాదాపు నాలుగు గంటలపాటు ధర్నా నిర్వహించారు.ఇన్‌చార్జి కమిషనర్ దండు శ్రీనివాస్ అవినీతికి పాల్పడుతున్నారని, కమీషన్ల పేరుతో కోర్టులో ఉన్న వివాదపు భూములకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.మున్సిపల్ కార్యాలయంలో జరిగే పనులకు, సమావేశాలకు సంబంధించి చైర్‌పర్సన్‌ను సంప్రదించకుండా , సమాచారం అందించకుండా చేస్తున్నారని ఆరోపించారు. వీటిపై ప్రశ్నిస్తే మీకు చెప్పాల్సిన అవసరం లేదని నా ఇష్టప్రకారమే చేసుకుంటానంటూ దురుసుగా, అమర్యాదగా మాట్లాడుతున్నారని, మున్సిపల్ సిబ్బందితో అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కౌన్సిల్లో ఉద్యోగస్తుల రెన్యువల్ కోసం ఎజెండలో మాట తీసుకొచ్చి పాలకపక్షం మీటింగ్ ఏర్పాటు చేద్దాం అనుకుంటే తమకు పాలకపక్షం మీటింగ్ ఏర్పాటు చేసే హక్కు లేదంటూ తమను అగౌరపరిచారన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ చైర్‌పర్సన్‌గా పాలక పక్ష మీటింగ్ పెట్టే హక్కు లేదా అని వాదించారు. తాత్కాలిక సిబ్బందితో పనులు చేయిస్తూ సరిగా విధులకు హాజరు కాకపోయినా నెలనెలా జీతాలిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇన్‌చార్జి కమిషనర్‌నుతొలగించి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని కోరారు.

జీవితాన్ని జాతికి అంకితం చేసిన సుభాష్ చంద్రబోస్

నవతెలంగాణ-అర్వపల్లి

తన జీవితాన్ని సర్వస్వాన్ని జాతికి అంకితం చేసిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేశ్,ఈసీ నగేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మాగినాగయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ శాఖల. అధికారులుతదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలకేంద్రంలో సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో సుభాస్‌చంద్రబోస్ జయంతిని వర్తక వ్యాపారులు ఘనంగా నిర్వహించారు.బోస్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్,సంజీవ ,సతీష్, నవీన్‌కుమార్, మధు, శశిధర్, గణేష్, సందీప్,ఆనంద్, అచ్చయ్య, జయన్న పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య సంఘ సభ్యులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..



అర్వపల్లిలో..

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

- ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు,మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టం (ఈఎస్ఎంఎస్) ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు.ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు,రాష్ట్ర సీఈఓలు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీరు మంగళవారం న్యూ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించామన్నారు.ఇందులో భాగంగా అనుసరించాల్సిన పద్ధతులు, ఎఫ్ఎస్‌టీ బృందాలు,వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు ,అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ విడత ఎన్నికలలో నగదు ,మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం యాప్‌లో పొందుపర్చనున్నట్టు వెల్లడించారు.అంతేగాక నగదుకు సంబం ధించి క్యూఆర్ కోడ్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను లక్షా 38 వేలమంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి, ఎంఎంసీ నోడల్ అధికారి సతీష్‌కుమార్, ఎఫ్ఎస్ఎస్‌టీ బృందాలు పాల్గొన్నారు.





దళితబంధు లబ్దిదారులకు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తుంగతుర్తి నియోజకవర్గంలోని దళిత బంధు లబ్దిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు.మంగళవారం దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని దళిత బంధు లబ్దిదారులందరికీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం దళితబంధు లబ్దిదారులను ఎంపిక చేసి కొంతమందికి బ్యాంక్ అకౌంట్‌లో నిధులు జమ చేసిందన్నారు. మరి కొంతమందికి ఎన్నికలకోడ్ ఉండడంతో డబ్బులు ఇవ్వలేక పోయిందన్నారు.నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు లబ్దిదారుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలన్నారు.లబ్దిదారుల ఎంపికజరిగి బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసిన ప్రతి ఒక్కరికీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లబ్దిదారుల అకౌంట్ ఫ్రీజ్ చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు బత్తులవిద్యాసాగర్, విజయ్‌కుమార్,బొజ్జసాయికిరణ్,మల్లెపాకరాములు,గడ్డంసోమేశ్,బొంకూరి సైదులు,కొండగడుపుల వెంకటేష్,చింతకుంట్ల మనోజ్,బత్తుల సురేష్,కొండా నాగేష్,మల్లెపాక చంటి, తడకమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

16న పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

ఫిబ్రవరి 16న బీజేపీ కార్మిక, కర్షక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగు కార్మిక పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక పారిశ్రామికరంగాన్ని పూర్తిగా దెబ్బ తీసిందన్నారు..నూటికి 65శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు, వ్యవసాయ కూలీలు, హమాలీ రంగం, వ్యవసాయ మార్కెట్‌లో వివిధ రకాల ఉద్యోగులు తమ ఉపాధి కోల్పోయే పరిస్థితులను కేంద్రం తీసుకువచ్చి వ్యవసాయ చట్టాలు తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలు తెచ్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు ఏసు, అమ్మయ్య, నవీన్, వెంకన్న, శ్రీను, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త గ్రామీణ భారత్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, జిల్లా నాయకుడు వల్లపు దాసు రాజు కోరారు.పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకుల జాతీయ పిలుపుమేరకు కార్మికుల సమ్మె జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మేళ్లచెర్వు ముక్కంటి,చింతకాయల రాము, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, పెట్టివెండర్స్ అధ్యక్షులు జాన్ సైదా, వినోద్, తోట వీరబాబు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో..



హుజూర్‌నగర్‌లో..

26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్‌కేఎం పిలుపులో భాగంగా ఈనెల 26న జిల్లాకేంద్రంలో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి, అఖిలభారత రైతుకూలీసంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక మల్లు వెంకనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఎస్‌కేఎం జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పొరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించిందని విమర్శించారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు కునుకుంట్ల సైదులు, షేక్ సయ్యద్, కోడి ఎల్లయ్య, మున్న లింగయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న సూర్యాపేటలో జరిగే ట్రాక్టర్‌ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండె వెంకట్‌రెడ్డి కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మికసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకుడు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, విష్ణుమూర్తి, దేవరాజ్,సోమయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.



సూర్యాపేటలో..



తుంగతుర్తిలో...



హమాలీ కార్మికులకు నూతనరేట్లు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాప్‌లో పని చేసే హమాలీ కార్మికులకు పాత రేట్ల ఒప్పందం జరిగి రెండేండ్లు అయ్యిందని, వెంటనే నూతన రేట్ల ఒప్పందానికి యాజమాన్యం ముందుకురావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం స్థానిక పాత మార్కెట్ లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జనవరి 2024 నాటికి పాత రేట్ల కాలపరిమితి దాటి పోయిందని తెలిపారు. కాగా ఫిబ్రవరి 7 వ తేదీన ఫర్టిలైజర్స్, సీడ్స్ హమాలీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన రేట్ల ఒప్పందం కోసం యాజమాన్యానికి డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.కానీ ఇంతవరకు చర్చలకు రాకపోవడం అన్యాయమని ఆయన ధ్వజమెత్తారు.పెరుగుతున్న ధరలు, ఆరోగ్య సమస్యలు , కుటుంబ ఇబ్బందులూ దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్చలు జరిపి రేట్లను పెంచి హమాలీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, కార్యదర్శి అర్వపల్లి, కోశాధికారి సత్యనారాయణ, శ్రీను, లింగాయ్య, నారాయణ, శంభయ్యా తదితరులు పాల్గొన్నారు.

చిమిర్యాల సొసైటీ చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- నేడు నూతనచైర్మెన్,వైస్‌చైర్మెన్ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలోని చిమిర్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ ముత్తవరపు రమేశ్,వైస్‌చైర్మెన్ గుడి పుష్పావతిలపై మంగళవారం సంఘం సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.సొసైటీలో 13 మంది సభ్యులు ఉన్నారు.చైర్మెన్ రమేశ్, వైస్‌చైర్మెన్ పుష్పావతి సమావేశానికి గైర్హాజరయ్యారు.11 మంది సభ్యులు హాజరయ్యారు. ఎన్నికల అధికారి అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించగా 11 మంది సభ్యులు చేతులెత్తి ఆమోదించడంతో రమేశ్‌పై అవిశ్వాసం నెగ్గింది.కాగా నూతన చైర్మెన్,వైస్‌చైర్మెన్ల ఎన్నిక బుధవారం జరుగుతుందని డీసీఓ శ్రీధర్ వెల్లడించారు. చైర్మెన్ బరిలో గద్దె నరేందర్ ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.





మార్కెట్‌లోకి హ్యుందాయ్ సన్‌సుయ్ ఆల్ న్యూ క్రేటా

- ప్రారంభించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాచకొండ బాబు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో జాతీయ రహదారి 65 ప్రక్కన ఉన్న హ్యుందాయ్ షోరూమ్‌లో ఆల్ న్యూక్రేటా నూతన మోడల్‌కారును మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాచకొండ బాబు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం మేనేజర్ చక్రధర్ మాట్లాడుతూ సన్‌సుయ్ ఆల్ న్యూ క్రేటా ప్రారంభ ధర రూ.11 లక్షల నుండి రూ.25 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.పెట్రోల్,డీజిల్ వేరియంట్లలో లభిస్తుందన్నారు.ఆటోమేటిక్ గేర్ సిస్టం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామినేని రమేశ్, భాష బోయిన భాస్కర్, హనుమంతరావు,రవి, షోరూం సిబ్బంది లెనిన్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మునగాల

ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు మంగళవారం మునగాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ వివిధ కళాశాలలో సైబర్ నేరాలు,సోషల్ మీడియా,డ్రగ్స్,మత్తు మందులు,గంజాయి నిషేధంపై పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు పిల్లల భద్రత గు రించి, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు, షీటీమ్స్, మహిళల భద్రత, పిల్లలపైన సోషల్ మీడియా ప్రభావం,విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ కళాబృందాలతో ఆట పాటల ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మేక నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ ప్రకాష్,సీఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిఈశ్వరీ, కానిస్టేబుల్ నిరంజన్, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య చారి, నాగార్జున, కృష్ణ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై శిక్షణ



నవతెలంగాణ-భువనగిరి రూరల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ విధానాన్ని పోర్టల్లో నమోదు చేసుకునే విధానంపై మంగళవారం వివిధ రాష్ట్రాల నోడల్ అధికారులు, జిల్లాల నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీములకు కేంద్ర ఎన్నికల కమిషన్ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పట్టుబడే వస్తువులకు సంబంధించిన డేటా ఎంట్రీని పోర్టల్లో నమోదు చేసే విధానంపై శిక్షణ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే, జిల్లా ఎక్సైజ్ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీముల సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కొమ్మరాజుల యాదయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పార్టీ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును కార్యకర్త కుటుంబ సభ్యులకు ఆ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మంగళవారం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న నాయకులు కోరే బిక్షపతి గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, నాది రాజు, బూడిది శేఖర్, ఎండీ అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైటీడీఏతో మున్సిపాలిటీకి ఎటువంటి లబ్ది లేదు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైటీడీఏతో యాదగిరి గుట్ట మున్సిపాలిటీకి ఎటువంటి లబ్ది జరగలేదని దీంతో అభివృద్ధి కూడా జరగకుండా పోయి పట్టణం మొత్తం అధ్వానంగా తయారైందని ఆలేర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆలేరు గుట్ట మున్సిపాలిటీల అభివృద్ధిపై అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుట్టకు పునర్ వైభవం తెచ్చేలా ముందుకు సాగుదాం అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో సమావేశంలో అభివృద్ధి పనులపై సమస్యలపై కొన్ని నిర్మాణాలపై చర్చించామన్నారు. కొండపైకి ఆటోలు వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీలో నిధుల కొరత ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా రెండు మున్సిపాలిటీలో ప్రతినెల రెండవ తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దృష్టికి తీసుకెళ్లి రెండు మున్సిపాలిటీల కు భారీగా నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు కొండపైన కూడా భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అదే పనిలో భాగంగా డార్మెంటల్ హాల్ నిర్మాణానికి కూడా రాష్ట్ర మంత్రి వెంకట్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని వివరించారు.కొండ కింద ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉన్నా ఫ్లైఓవర్ను కూడా సరి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.గత పాలకులు దేవస్థానాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన ప్రస్తుతం తాము చేస్తున్న రివ్యూ లో అదంతా ఉత్తదే అని తేలింది అన్నారు.ఏది ఏమైనా భక్తులకు ఇబ్బంది రాకుండా కృషి చేస్తూనే మున్సిపాలిటీ అభివృద్ధికి ముందుకెళ్తామని వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ,కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ మున్సిపల్ కమిషనర్ లో అజయ్ చక్రపాణి ఏఈలో శ్రీరామ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అహంకారంతో పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు గ్యారెంటీల్ని అమలు చేశామని మరో రెండు గ్యారెంటీలను పది రోజులు అమలు చేస్తామని వంద రోజుల్లో అన్ని గ్యారెంటీలో అమల్లోకి వచ్చేలా చూస్తున్నామన్నారు.వీటితోపాటు పేద ప్రజలకు అక్కరకు వచ్చే గత ప్రభుత్వ పథకాలను కూడా అమలకు తమ సిద్ధంగా ఉన్నామన్నారు.ప్రభుత్వానికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లో మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

నేడు ఆలేరు నియోజకవర్గంలో మంత్రి పర్యటన

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బుధవారం పర్యటిస్తారని బీర్ల ఐలయ్య తెలిపారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభంతో పాటు శంకుస్థాపనలు కూడా చేస్తారని,అనంతరం యాదగిరిగుట్ట అభివృద్ధిపై భక్తులు ఇబ్బందులపై కూడా చర్చిస్తారన్నారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘాల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల సంబంధించిన అసంపూర్తి పనులను వెంటనే పూర్తిచేసి, వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధికారులను కోరారు. విద్య, వైద్యం సాయి సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించి, గడువు ముగిసిన పనులకు పూర్తి కాకపోవడం పై ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడం లేదని అన్నారు. మోటకొండూరు, ఆలేరు, మోత్కూరు మండలాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు ఎన్నికల కోడ్ రాకముందే పూర్తి చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, రోగులకు సరైన చికిత్స అందడం లేదని కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు ఎం సి హెచ్ కేంద్ర కేవలం ప్రతిపాదనకు పరిమితం కావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ప్రతి పీహెస్సీలో అంబులెన్స్ సహాయం కల్పించాలని కోరారు. మన ఊరు - మనబడి పథకం కింద అసంపూర్తిగా నిలిచిన పనులను పూర్తి చేయాలన్నారు. భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్టు కేంద్రాన్ని పూర్తిచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు డాక్టర్ కే నగేష్ , పల్ల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఏండీ ఖలీల్, జడ్పీ సీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ శంకరయ్య, పి ఆర్ ఏ ఈ వెంకటేశ్వర్లు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మాన్య నాయక్, ఎక్సైజ్ సూపరెంటెంట్ నవీన్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, డిసిహెచ్ చిన్న నాయక్ పాల్గొన్నారు.



ఆలయ కమిటీని రద్దు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీని రద్దుచేసి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలనీ జంగయ్య యాదవ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నమాత్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రస్తుత కమిటీ, ఆలయ అధికారులు అవినీతికి పాల్పడుతూ, దాతలు చేయవలసిన పనులకు ఆటంకం కలిగిస్తున్నారని, వెంటనే ఆ కమిటీ నీ రద్దుచేసి, ఆలయ పునర్నిర్మాణ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అనంతరం ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు సైతం తిరిగి ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు ఫిబ్రవరి 6వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా యధావిధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు.

రైతు కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు చిన్న బత్తిని బాలస్వామి (55) సంవత్సరాలు అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబానికి పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థిక సాయంను బ్యాంకు చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు తోటకూర శంకరయ్య, చింతల వెంకటరెడ్డి, నల్ల లక్ష్మి, బ్యాంకు సీఈవో దంతూరి నరసింహ, నల్లమాసు రాములు, గజరాజు సత్తయ్య, రైతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని జాల గ్రామానికి చెందిన చెవిటి ఉప్పలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వెటర్నరీ డాక్టర్ బర్మా రామచందర్, నాయకులు కొండం మహేందర్ రెడ్డి, ఠాకూర్ బీకాం సింగ్, ఠాగూర్ పున్ రాజ్ సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్ ,కొండ ముత్యం రెడ్డి, కోటగిరి బాలచారి ,కొల్లూరి ఆంజనేయులు, కొన్యాల రాంరెడ్డి దొబ్బల కనకయ్య సాయిలు చంద్రయ్య, మురళి, పోచన్నపేట మల్లయ్య ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ తంద మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఎంపీడీవో నిరంజన్ వలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు.



విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నర్సాపురం మధిర వెంకన్న భావి గూడెంకు చెందిన రైతు నల్ల రాజు రెడ్డి పాడి ఆవు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. రైతు రోజు మాదిరిగానే ఆవును సోమవారం సాయంత్రం తాడుతో కట్టేసి ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా తాడును తెంచుకొని బావి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్ కలిగిన వైరు తగలడంతో పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. బావి దగ్గరికి వెళ్లిన రైతు విగతాజీవిగా పడి ఉన్న ఆవును చూసి బోరున విలపించారు.

వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

- ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి పని కల్పించాలి
- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించాలి
- ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య



నవతెలంగాణ-భువనగిరి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యధాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ రోజు భువనగిరి పట్టణంలోని సుందరయ్య దుంపల మల్లారెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు సూరపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలనుండి వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులును తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయడం లేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్న సౌకర్యాలు వికలాంగులకు ఎందుకు కలిపించడం లేదని ప్రశ్నించారు.2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కో ఆర్డినేషన్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు .ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదన్నారు.వెంటనే వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, షాపింగ్ కంప్లెక్సులో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరపంగా ప్రకాష్, వనం ఉపేందర్ మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.సదరం క్యాంపు దగ్గర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మునిసిపల్, జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న షాపింగ్ కంప్లెక్స్ లలో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్స్ అమలు చేయడంలేదని ప్రశ్నించారు. జిల్లాలో స్వయం ఉపాధి కోసం దరఖాస్తూ చేసిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ బ్యాంకులు ఇచ్చే రుణలలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కె లలిత, జిల్లా ఉపాధ్యక్షులు పాక వెంకటేశం, జిల్లా నాయకులు బర్ల పార్వతి, నాగు నరసింహ, మామిడి కృష్ణ, గడ్డం యాదగిరి, మలయాళ మధు, ఎర్రవల్లి నాగరాజు పాల్గొన్నారు

విద్యార్థులను చితికబాదిన యువకులు



నవతెలంగాణ-భూదాన్పోచంపల్లి

విద్యార్థులను చితకబాదిన ఘటన పోచంపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. తల్లిదండ్రులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోష్క సాయిప్రసాద్ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు మోడల్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న రామచర్ల మానస పట్ల అసభ్యంగా వ్యవహరించారని సోదరుడు తమ మిత్రులతో కలిసి సోమవారం గోషిక సాయి ప్రసాద్ ఫోను చేసి పిలిపించి సాయి ప్రసాద్ ఫ్రెండ్స్ ఇద్దరితో కలిసి ముగ్గురిని తీసుకెళ్లి పాతకోట ప్రాంతంలో గోస్క సాయి ప్రసాదు సుమారు గంటసేపు విపరీతంగా కొట్టి పంపించారు. మంగళవారం ఉదయం సాయి ప్రసాద్ కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై విక్రం రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై విక్రం రెడ్డి తెలిపారు గోశిక సాయి ప్రసాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఆఫీస్ సబార్డినేట్ నియామక ఉత్తర్వులు అందజేత

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకం క్రింద రహమద్ బేగం కి మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆఫీస్ సబర్డినేట్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు, మోటకొండూరు జడ్పిటిసి పల్ల వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్ ను జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు జడ్పిటిసి డాక్టర్ కుడుదుల నగేష్ , జిల్లా పరిషత్తు ముఖ్యకార్య నిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి , ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ చంద్రమౌళి పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ బాలబాలికలే బాధ్యత

- అదితి గోయల్ (ఐఆర్ఎస్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్)



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ పక్వాడ అవగాహన కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ శ్రీమతి అదితి గోయల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ ఇండియా కు నేటి బాల బాలికలే బాధ్యతగా తీసుకోవాలని ఆమె పిలుపుని చ్చారు. మన పరిసరాలను మనమే పరిశుద్ధగా పరిశుభ్రతగా ఉంచుకోవాలని అన్నారు పాఠశాల బాలబాలికలచే క్లీన్ అండ్ గ్రీన్ ప్రతిజ్ఞ చేయించా రు.ఈ కార్యక్రమంలో తంబ మహేంద్ర జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ అధికారి ఇన్కమ్ టాక్స్ అధికారులు ఏ.కిరణ్ కుమార్,ఏ.విజయ్ యాదాద్రి భువనగిరి జిల్లా విద్య అధికారి కే.నారాయణ రెడ్డి చౌటుప్పల్ మండల విద్యాధికారి వి.శ్రీధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.దుర్గయ్య ఎంపీటీసీ సభ్యురాలు జెల్లా ఈశ్వరమ్మవెంకటేశం మాజీ సర్పంచులు మాచర్ల కృష్ణ,గడ్డం నరసింహ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కైరంకొండ అశోక్

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

చేనేత కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆలేరు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆయన నివాసం వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, కోశాధికారి చింతకింది గిరిప్రసాద్, కొండా కిషోర్, ఎలగందుల సిద్ధులు, నాగరాజు, వేణుగోపాల్, చంద్రమౌళి, శీను, ఉప్పలయ్య పాల్గొన్నారు.

టీఎస్యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ (టీఎస్యూటీఎఫ్) సంఘ మండల అధ్యక్షులుగా దర్శనం వెంకన్న ప్రధాన కార్యదర్శిగా జూకంటి కర్ణాకర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎస్ గార్డెన్లో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభల్లో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షులుగా సురకంటి అనిత, ఎలిమినేటి సోమయ్య, కార్యదర్శులుగా ఆరూరు ఎల్లయ్య, పాము సునీత, అన్నపురి కోటేష్, స్వరూప, జోరుక మలేష్ కోశాధికారిగా దొడ్డి రవి ఆత్మకూర్ కాంప్లెక్స్ కన్వీనర్గా ముత్యం అశోక్ కూరెళ్ళ కాంప్లెక్స్ కన్వీనంగా బొడిగె బిక్షం అకాడమిక్ కమిటీ కన్వీనర్గా చింతోజు శ్రవణ్ కుమార్ మహిళా కన్వీనర్గా దొడ్డి సునీత వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్ గా కప్పల రవి ఆడిట్ కమిటీ కన్వీనర్గా గడ్డమీద శ్రీను సోషల్ మీడియా కన్వీనర్ గా గనగాని సత్తయ్య సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా పులిగిల్ల నర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి ఎన్నికల పరిశీలకులుగా మెతుకు సైదులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ సీనియర్ నాయకులు దడిపెల్లి వెంకన్న జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ తౌర్ర ఉప్పలయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివీస్ ఆద్వర్యంలో ఉచితవైద్య శిబిరం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామ అభివృద్ధికి దివీస్ ఎంతగానో కృషి చేసిందని సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం అన్నారు. దివీస్ ఆధ్వర్యంలో గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల బాలబాలికలకు ఉచిత వైద్య శిబిరం డాక్టర్ జయంత్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం దివీస్ బ్యాగులు పాదరక్షలు మునగాల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. తమ గ్రామంపై మరింత దివీస్ యజమాన్యం అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎం.వెంకటేశం, పి.శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి కో ఆప్షన్ మెంబర్ మన్నె ప్రతాప్ రెడ్డి గ్రామ పెద్దలు మన్నె రవీందర్ రెడ్డి, ఎం.అనిల్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, బి.దశరథ దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-రాజపేట

నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం రాజపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్ను కలిసి తన ఓటు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నవంబరు 1, 2020 నాటికి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారందరూ ఓటు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్నిపెట్టాలి

నవతెలంగాణ-రాజపేట

జనవరి 26న గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు, ఆఫీసులలో మరియు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టేలా చూడాలంటూ రాజపేట తహసిల్దార్కి ఎంఈఎఫ్ రాజపేట మండల కన్వీనర్, ఇంజ మహేష్ మాదిగ, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జూకంటి ప్రవీణ్ కుమార్, వరకల తిరుపతి, గుమ్ముల ప్రభాకర్, బింగి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



పల్లె దవాఖానకు విరాళం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పులిగిళ్ళకు చెందిన ప్రవాస భారతీయులు కొలను కమలాకర్ జ్యోతి రెడ్డి లు పుట్టిన ఊరుపై మమకారంతో ఆ గ్రామంలోని పల్లె దవాఖానకు వైద్య పరికరాల నిమిత్తం తమవంతు సహకారంగా 50 వేల రూపాయల విరాళం తన తల్లిదండ్రులు కొలను అమృత లక్ష్మారెడ్డి ల చేతుల మీదుగా వైద్యాధికారి సుమన్ కళ్యాణ్ కు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి రాం రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బాల కార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు'

నవతెలంగాణ-ఆలేరు టౌన్

బాల కార్మికులతో పనిచేస్తే కఠినమైన చర్యలు తప్పవని జి వెంకట శ్రీను తెలిపారు. ఆలేరు పట్టణంలోని మంగళవారం బైపాస్ రోడ్డు వద్ద మైనర్ బాలికచే కాంట్రాక్టర్ పనిచేపిస్తుండగా, చోల్లేరుకు చెందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆపరేషన్ స్మైల్ యాదగిరిగుట్ట డివిజన్ టీం రంగప్రవేశం చేసి, కుక్కల కొండ శ్రీకాంత్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098లో పని చేస్తూ విధుల్లో భాగంగా ఆలేరు బైపాస్ వద్ద రాజు అనే వ్యక్తి ఇటుక బట్టి లో ఒక మైనర్ అమ్మాయితో పని చేయిస్తూ కనిపించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఇటుక బట్టి యజమాని రాజుపై, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బడి ఈడు పిల్లలను గుర్తించిన ఓఎస్సి బృందం..



ఆలేరు పట్టణంలో మంగళవారం ఓఎస్సి సర్వేలో భాగంగా బృందం సభ్యులు ఇటుక బట్టీల వద్ద కూలీ చేస్తున్న బడి ఈడు పిల్లలను గుర్తించారు. సర్వేలో భాగంగా సిఆర్పి మద్దెల తిరుపతి మాట్లాడుతూ గుండ్లగూడెం వెళ్ళే దారిలో రైల్వే గేట్ వద్ద కొందరు గుడిసెలు వేసుకుని కూలి పని కోసం ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్గఢ్ నుండి వచ్చారని, తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా వచ్చారని వారిలో బడి ఈడు పిల్లలను 8 మందిని గుర్తించామన్నారు.

మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో సాధన విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా స్థాయిలో గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్టులో స్థానిక భువనగిరి సాధన హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ దానాపరెడ్డి తెలిపారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో భువనగిరి గర్ల్స్ హై స్కూల్ లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ 2023 లో భువనగిరి సాధన హై స్కూల్ విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకు ఎలకొండ శృతిక మరియు రెండవ స్థానంలో శుభం రాజ్ సాధించగా వారిని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర స్వామి, విద్యార్థులను మెమెంటో, సర్టిఫికెట్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవినాష్, మలిపెద్ది వెంకట్ రెడ్డి గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులను కరెస్పాండెంట్ జిట్ట సంగీత, ఉపాధ్యాయులు పుట్ట రవి, స్వప్న, భవాని, లతాంజలి అభినందించారు.

మహిళా శక్తి సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నల్లగొండలోని గుండగొని మైసయ్య కన్వెన్షన్‌లో నిర్వహించనున్న మహిళా శక్తి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్,స్ఫూర్తి క్లబ్ ఫౌండర్ ఇరిగి కోటేశ్వరి,లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షులు మద్ది హైమవతి విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్థానిక గీతామందిరంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలలో చైతన్యం కలిగించడం ద్వారా భారతీయ సంస్కృతీ కుటుంబ విలువలు పరిరక్షించవచ్చన్నారు.తద్వారా దేశ సమగ్రాభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచవచ్చునని తెలిపారు. సమావేశాల ద్వారా మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తే వారి సమస్యలకు పరిష్కారమార్గాలు లభిస్తాయన్నారు.ఈ సందర్భంగా మహిళా సమ్మేళనం ఆహ్వాన పత్రికను వారు విడుదల చేశారు. ఈ సమావేశంలో పర్వతం సంధ్యారాణి, రణబోతుపరంజ్యోతి, తండుదేవిక, నాగవల్లిశ్రీలత, తుక్కానిజ్యోతి,శేరిరమ, దుగ్యాల నిర్మల,వెన్న కవిత,కోనఆండాలు, బంటుఎల్లమ్మ, గజ్జల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె ,గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్‌లో సీఐటీయూ, నల్లగొండ నియోజక వర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతులు కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని విమర్శించారు. భారతదేశ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆగయా ఆత్మ నిర్భయ భారత్, మేకింగ్ ఇండియా అనే మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప జరిగిందేమీ లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవినీతి నల్లధనాన్ని తెచ్చి ప్రజలకు 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని మాటలు నీటి మూటలు గానే మిగిలాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని విమర్శించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం దశలవారీగా కార్యక్రమాలలో భాగంగా జనవరి 26న జిల్లా కేంద్రాల్లో బైక్, ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని, 27 నుండి 30 వరకు అన్ని యూనియన్ల జనరల్ బాడీ లు నిర్వహించి యజమానులకు ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ ు జిల్లా సహాయ కార్యదర్శులు దండెం పల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బిమాగాని గణేష్,పోలె సత్యనారాయణ, అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, సాగర్ల యాదయ్య, నల్లగొండ టౌన్,రూరల్, తిప్పర్తి, కనగల్ మండల సీఐటీయూ వివిధ రంగాల కార్మికులు మంత్రాల మంగమ్మ, కత్తుల యాదయ్య, పోలగోని యాదమ్మ అవురేశ్ మారయ్య, కట్టా శంకరయ్య సుంకరబోయిన వెంకన్న, గాదె యాదయ్య, ఏర్పుల జ్యోతి, బిమనపల్లి శంకర్, యం.లింగస్వామి, నారాబోయిన సత్యనారాయణ, ధనమ్మ, సునీత, కోటిరెడ్డి, నర్సింహ, రమేష్ ,రుమానా బేగం, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ- దేవరకొండ

క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన పట్టభద్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు . పట్టభద్రులు తమ ఓటు హక్కు కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,పీసీసీ సభ్యులు, పిఏసీఎస్ చైర్మన్లు జాల నర్సింహారెడ్డి, డాక్టర్ వెనుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, అధ్యక్షుడు యునుస్, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, కుమార్ నాయక్ ,ఉమర్, సురేందర్ రెడ్డి,వెంకటయ్య,బాబురామ్, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలపై పోరాటాలు ఉధృతం చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలపై పోరాటాలు ఉధృతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని, నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాట సమరయోధుల్లో అత్యంత గొప్ప పాత్ర పోషించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. దేశభక్తి యుత భావాలతో, లౌకిక భారతదేశ నిర్మాణానికి మతోన్మాద, మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా దేశ పౌరులందరూ పోరాడాల్సిన అవసరం ఇప్పుడు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నల్గొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్ ,పట్టణ నాయకులు కార్లపూడి రాము, రఘువరన్, బోగరి సుకుమార్ నాగయ్య ,సురేష్ ,సురవరం శివ, తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలను తప్పక అమలుపరుస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ -చింతపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు పరుస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత బాలు నాయక్ అన్నారు. మంగళవారం _ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని, ప్రైమరీ స్కూల్ అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరంఎస్సీ కమిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్, సర్పంచి ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, కోపరేటివ్ చైర్మన్ ఎల్ వెంకటయ్య, దొంతం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, సమ్మిడి రవిశంకర్ రెడ్డి, దొంతం వెంకట నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి హరినాయక్, ఎండి ఖలీల్, సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



26న రైతు వ్యతిరేక కార్మిక విధానాలకు నిరసనగా ర్యాలీ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్నరైతు,కార్మిక, వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్లరైతులకు నష్టం జరుగుతుందన్నారు. రైతు ఉద్యమ సమయంలోప్రధానమంత్రి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి రైతు సమస్యలను మరిచిపోయారని మండిపడ్డారు. రైతులు పండించిన అన్ని ధాన్యాలకు మద్దతు ధర గ్యారంటీ చట్టం చేసి అమలు చేయాలని, రుణ విముక్తి చట్టం చేయాలని, పంట నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, సిపిఎం నాయకులు కంచర్ల రవి, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్తలు మార్గదర్శకులు

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నవతెలంగాణ -హాలియా



సమాజంలో వేలునుకున్న అసమానతలు కుల వివక్షకు వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయులు, సామాజిక తత్వవేత్తలు అందరికీ మార్గదర్శకులని, ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేస్తుందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. మంగళవారం హాలియా సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలతో ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కెవిపిఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందని అన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష ,అంటరానితనం ,సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు, దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, మేకలవెంకన్న రవి, చిన్న కొమ్ము జీవన్ , వీరయ్యకొండేటి సైదులు, కొండేటి క్రిష్ణ సైదులు, తదితరులు పాల్గొన్నారు.



బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కీ.శే.పోగుల గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి పసునూరు సర్పంచ్ పోగుల దివ్య, ఆయన కుమారులు క్రాంతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు తమ సొంత ఖర్చులతో గ్రామంలో నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ పసునూరి రామచంద్ర రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కత్తి రవీందర్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, ధోటి పరమేష్, వీరమల్ల సందీప్, కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

'క్రీడల్లో గెలుపోటములు సహజం'

నవతెలంగాణ-తుంగతుర్తి



క్రీడలలో గెలుపోటములు సహజమని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంకినేని కృష్ణారావు బ్రదర్స్ సహకారంతో సంకినేని కమలమ్మ రామారావు జ్ఞాపకార్థంగా నిర్వహించిన తృతీయ రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలలో ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. స్నేహభావంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని తెలిపారు.గెలుపొందిన జట్లకు బహుమతి ప్రదానంతో పాటు షీల్డ్‌లను బహూకరించారు.క్రికెట్‌లో ప్రథమ బహుమతి సాధించిన మద్దిరాల-మరిపెడ బంగ్లా, ద్వితీయ బహుమతి అంబేద్కర్ యువజన సంఘం తుంగతుర్తి, తృతీయ బహుమతి సూర్యాపేట జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకినేని రవీందర్‌రావు, అంబేద్కర్‌యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు



అడవిదేవులపల్లి

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి పిల్లలకు క్విజ్ కాంటెస్ట్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, పి.ఈ.టి ఉపాధ్యాయురాలు,అంగన్వాడి టీచర్స్ నారాయణమ్మ, శోభ,రమాదేవి, మనేమ్మ,రేణుక కిషోరా బాలికలు పాల్గొన్నారు.

చండూరు : ఆడపిల్లల అన్ని రంగాల్లోనూ రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కవిత, ఏసీడీపీఓ వెంకటమ్మ లు అన్నారు. మంగళవారం మండలంలోని ఉడతల పల్లి, కోటయ్య గూడెం, పడమటి తాళ్ల, గట్టుప్పల్ మండలంలో పలు అంగన్వాడి సెంటర్లలో భేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత రాకుండా రాగి జావా లాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత,మౌనిక, విజయనిర్మల, అస్మా బేఘం, మనమ తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : చదవనిద్దాం అనే నినాదంలో భాగంగా కిషోర బాలికలకు చదువు యొక్క ప్రాముఖ్యత ,ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉండాలి తద్వారా ఇంటికి సమాజానికి కూడా ఎంతో ప్రాముఖ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం భేటీ బచావో, బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, డాక్టర్ స్రవంతి ,హై స్కూల్ హెడ్మాస్టర్ రమేష్ ,అంగన్వాడీ టీచర్లు ఏ ఇందిర, బి అరుణ ,ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన మహిమద్ అలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ శాఖల సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన షబ్బీర్ అలీని మిర్యాలగూడ మీనా ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ మహమ్మద్ అలీ మంగళవారం హైదరాబాదులో ఆయన నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఒక మైనారిటీ వ్యక్తిని ఉన్నతమైన స్థానం కల్పించినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు సంబంధించిన ప్రజల యొక్క స్థితిగతులను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు మహిముద్ అలీ తెలిపారు. మైనార్టీల అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

చలోఢిల్లీ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ -నకిరేకల్

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విధానం 2020 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3 న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను మంగళవారం పట్టణంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పోలే పవన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యారంగంలో అమలు జరుగుతున్న ఫాసిస్టు విధానాలను అడ్డుకట్ట వేసేందుకు ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు నిరసన ర్యాలీ జరుగుతుందని చెప్పారు. 3 న జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో మహాధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు హర్ష కేతన్, సాత్విక్, ప్రవీణ్, రాజు, మధు,లోకేష్, కుమార స్వామి, హస్మత్, సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

సత్వరమే విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలి

- పోస్టల్ బాధితులు

నవతెలంగాణ -నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ పైలాన్ పవర్ హౌస్ పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్,ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లు సేవ్ చేసుకున్న నగదును సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి ఖాతాదారుల నగదును మాయం చేయడంపై సత్వరమే విచారణ చేపట్టి తమకు నగదును ఇప్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ చందన దీప్తికి, జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి లకు వినతి పత్రాలను అందజేశారు. నగదు మాయమైన విషయంపై పోస్టల్ అధికారులు విచారణ చేపట్టి నెలరోజులు గడుస్తున్నా పోస్టల్ ఖాతాదారులకు అధికారుల నుండి ఎటువంటి హామీ లభించకపోవడంతో డబ్బులు పోగొట్టుకుని మానసికంగా కుంగిపోతున్నామని తమకు పూర్తిగా భరోసాను కల్పిస్తూ నగదును తిరిగి ఇవ్వాలని కోరారు. జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి స్పందిస్తూ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా విచారణ చేపట్టి నగదును పూర్తిస్థాయిలో అందజేస్తామని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన పోస్టర్ బాధితులలో సంపూర్ణమ్మ, మల్లేశ్వరి, చెన్నయ్య,శివ, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



బెల్ట్ షాపులతో మహిళలపై పెరుగుతున్న నేరాలు

- మునుగోడు తరహాలో బెల్టు షాపులను ఎత్తివేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

విచ్చలవిడి మద్యంతో జిల్లాలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ,యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో "విచ్చలవిడిగా బెల్టు షాపులు-పెరుగుతున్న నేరాలు" అనే అంశంపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ఆదాయ మార్గాలను సృష్టించాల్సిన పాలకులు మద్యాన్ని ఆధారంగా చేసుకొని మద్యం పైన వచ్చే ఆదాయం ఆధారంగా ప్రభుత్వాలు నడపడం అనేది దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పసిపిల్లల నుండి మొదలుకొని పండు ముసలి వరకు 'మద్యమనే' వ్యసనానికి లోనై మహిళలపై అకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు. పట్టణ ప్రాంతాలలో గంజాయి డ్రగ్స్ ప్రభావం విపరీతంగా ఉందని వీటి పైన కూడా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకమైన దృష్టి పెట్టి నియంత్రించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గం లో బెల్టు షాపు లేని వ్యవస్థను అక్కడ ఎమ్మెల్యే తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. మునుగోడు తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బెల్ట్ షాప్ నిషేధిత పాలసీని తీసుకొచ్చిఎత్తివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శులు జిట్ట సరోజ,భూతం అరుణ కుమారి, పాదూరి గోవర్ధన, చేనబోయిన నాగమణి,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ,బహురోజు ఇందిరా ఎస్ కే సుల్తానా, మేకల వరుణ, బొల్లెపల్లి మంజుల, పుష్ప, వరంగంటి సంధ్య, ఝాన్సి,చైతన్య,శ్వేత,పోలే రేణుక,దేవిక,లక్ష్మి దాసరి సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల ప్రవేశాల కోసం దరఖాస్తుల సేకరణ

- ప్రిన్సిపాల్ అరుణకుమారి

నవతెలంగాణ- మిర్యాలగూడ

పట్టణంలోని మైనార్టీ బాలికల పాఠశాలలో కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.అరుణ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 18 నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని తెలిపారు ఐదవ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు మైనార్టీ విద్యార్థులకు 20 సీట్లు 6 7 8 తరగతిలో బ్యాక్లాగ్ మైనార్టీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపులలో ప్రతి గ్రూపులో 40 సీట్లు ఫస్ట్ ఇయర్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఇందులో 30 సీట్లు మైనార్టీలకు 10 సీట్లు నాన్ మైనార్టీ విద్యార్థులకు మెరిట్ ఆధారంగా కేటాయించబడుతున్నట్టు తెలిపారు. పాఠశాల కళాశాలలో అహ్లాదకరమైన వాతావరణంలో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని ఉచితంగా వసతి బోధన సౌకర్యం అందించబడుతుందని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందిపెట్టొద్దు


నవతెలంగాణ -భువనగిరి

ఇంటర్ డిగ్రీ తదితర విద్యార్థులు పరీక్ష సమయంలో ఫీజుల పేరుతో కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేయొద్దని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోడీ రాందేవ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థులను ఇబ్బందులు గురిచేసిన కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ప్రభుత్వము వెంటనే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాలు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు బద్దం శ్రీకాంత్ రెడ్డి, వాసుదేవ్, వెంకటేష్, సుమలత, రమాదేవి పాల్గొన్నారు.

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-గుండాల



అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుండాల మండల తహశీల్దార్ జలజ కుమారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నవాబుపేట రిజర్వాయర్ కింద కాలువలకు భూములు కోల్పోయిన ఒక్కో రైతు నుండి రెండుసార్లు భూమి కోల్పోయినట్లు రికార్డుల్లో నమోదయిందని ఆర్ఎస్ఆర్,ముటేషన్,ఫౌతి,లావుని పట్టా, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణలతో పాటు టి 33 పరిధిలోకి వచ్చే వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోరుతూ ఆన్లైన్ లో వేలాది మంది రైతులు దరఖాస్తులు చేసుకొని తమ సమస్యల పరిష్కారం కోసం యేండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుండాల మండలంలో పెండింగులో ఉన్న వివిధ రకాల భూ సమస్యలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు.

5

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

బుధవారం | జనవరి 24. 2024 | www.navatelangana.com

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని,18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ప్రజాస్వామ్యంలో ఓటు వేసేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు,కబడ్డీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు పురుషులకు కబడ్డీపోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,ఏపీఎం మహిళా సమాఖ్య బృందంతో పాటు ప్రధానోపాధ్యాయులు యాకయ్య, భాస్కర్, చింతకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాల పోస్టర్ ను మంగళవారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు,బాధ్యతలు ఉద్యమానికి రెండు నేత్రాలుగా భావించి అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల పక్షాన నికరంగా నిలబడే టీఎస్ యుటిఎఫ్ ,నిజాయితీగా,నిబద్ధతగా క్రమశిక్షణతో పని చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పుట్ట రాములు, పి.జయసాగర్, కడేరు రవి కుమార్ , రామకృష్ణారెడ్డి, టి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

- చివరి గ్రామాలకు నీరందించాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వచ్చే వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటిఎద్దడి రాకుండా పటిష్టనివారణా చర్యలు చేపట్టాలని కలెక్టర్



ఎస్.వెంకట్రావ్ మిషన్ భగీరథ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జీపీలు,మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై నిర్వహించిన సమావేశంలో ఆయన ఆదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక, సీతఈ చెన్నారెడ్డిలతో కలిసి మాట్లాడారు.మిషన్ భగీరథకి సంబంధించి న సమస్యలు 22 ఉండగా ముందుగా ఫిబ్రవరి 15 వరకు కనెక్షన్లు, పైప్ డ్యామేజ్ ల 14 పనులను సత్వరమే పూర్తి చేయాలని అలాగే మిగిలిన 8 మేజర్ పనులను ఫిబ్రవరి మాసం చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీర్లను ఆదేశించారు. వచ్చే వేసవి లో జిల్లాలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరందాలని, ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.తదుపరి నియోజకవర్గాల వారీగా మిషన్‌భగీరథ పనులను సమీక్షించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సురేష్, ఈఈలు అరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, డీపీఓ యాదయ్య, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

జనవరి 26న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించబడే భారత గణతంత్ర దినోత్సవం వేడుకల ఏర్పాట్లను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తాసిల్దార్ అంజిరెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, అధికారులు ఉన్నారు.

వక్ఫ్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలోని వర్క్ ఆస్తులపై ప్రభుత్వము వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని అవాజ్ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో చర్చా గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది సామాజికవేత్త ఎంఏ రహీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్ల విలువైన వక్ఫ్ భూమి ఉందన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల భూమి అన్యాకాంతమైపోతుందని వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి జిల్లాలోని వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించి వాటికి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వక్ఫ్ భూమి ఎంత ఉందో శ్వేత పత్ర విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆవాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడి దాదాపు ఏడు సంవత్సరాలు అయినప్పటికీ జిల్లాలో ఇప్పటివరకు వక్ఫ్ బోర్డు కు సంబంధించిన జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఒక జిల్లా అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య పట్టణ మైనార్టీ నాయకుడు ఇగ్బాల్ చౌదరి సిపిఐ జిల్లా వర్గ సభ్యులు ఏషాల అశోక్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎస్కే లతీఫ్ జర్నలిస్టు ఎస్.కె హమీద్ ఎండి పాషా ఎండి ముక్తార్ హుస్సేన్ ఎస్ డి ఉమర్, ఎస్.కె ఇమామ్, ఎండి అజ్మత్, ఎండి ఖలీల్, ఎండి కాజంఅహ్మద్, ఎండి గౌస్, ఎండి ఇబ్రహీం, ఎండి మదర్, ఎం డి అఫాన్, అబ్దుల్ రహమాన్, ఎండి జలాల్, మహబూబ్, ఎండి షబ్బీర్, యాదగిరిగుట్ట కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-హాలియా

రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం ఆయన అనుముల మండలంలోని జిల్లా హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి సందర్శించి తరగతిగదిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలిచారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. ఉదయం, సాయంత్రం పూట వేళలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు ఉపాధ్యాయులు తప్పకుండా హాజరుకావాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని హెచ్చరి ంచారు. ఆయన వెంట ఎంఈఓ లావూరి బాలు పాఠశాల హెచ్ఎం గుండా కృష్ణమూర్తి ,విజయలక్ష్మి, సునీత తదితరులు ఉన్నారు.



మున్సిపల్‌చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసాన్ని విరమించుకోవాలని రాస్తారోకో

నవతెలంగాణ-సూర్యాపేట



దళిత మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా హెచ్చరించారు.అవిశ్వాసాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు,9 వ వార్డు ప్రజలు నిర్వహించిన నిరసన,రాస్తారోకో కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తొప్పెట్ల శ్రీరాములు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని నాగభూషణం మాట్లాడుతూ చైర్‌పర్సన్ అన్నపూర్ణపై అవిశ్వాసం అగ్రవర్ణాల కుట్రపూరిత చర్య అని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఈ అవిశ్వాసాన్ని తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. ఐదేండ్లు నిండకుండానే దళిత మహిళ అని చూడకుండా అవిశ్వాసం ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అని ధ్వజమెత్తారు. అవిశ్వాస రద్దుకు అగ్రవర్ణాల నాయకులు ఆలోచన చేయాలని కోరారు.వ్యవస్థలో కుల వివక్ష ఇంకా పోలేదని అందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసమే నిదర్శనమన్నారు. అనంతరం వారు రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ జామ్‌అయ్యింది. వాహనాలు నిలిచి తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బోలెద్దు దశరథ, బోడ శ్రీరాములు, పాలడుగు పరుశరాములు, యశోధ, రవి, దాసరి దేవయ్య, దైద వెంకన్న, మద్దూరికుమార్, దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వంద పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసేందుకు ముమ్మర చర్యలు

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను వంద పడకుల వైద్యశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు ముమ్మరం చేయాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మాట్లాడారు.భవన నిర్మాణానికి మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.వైద్యశాల భవన నిర్మాణానికి సంబంధితశాఖల అధికారులతో సమీక్షించారు.వైద్యులతో వైద్యశాలలోని వసతులపై ఆరా తీశారు.వైద్యశాల స్థలం వివరాలను సేకరించారు.కాగా వైద్యశాల స్థలం ఆక్రమణకు గురైందని స్థానిక సామాజికఉద్యమకారులు కుదరవల్లి బసవయ్య కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ రమేష్,టీఎస్ఎంబిడీసీ డీఈ సూర్యనారాయణ, కమిషనరేట్ అధికారులతో పాటు జిల్లా డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ దశరథ, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు విస్తృత కార్యాచరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకుగాను పట్టభద్రుల ఓటు నమోదుకు విస్తృత కార్యాచరణ చేపడుతున్నట్లు ఆర్డీవో బి.చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 6వరకు ఉందని, ఇప్పటివరకు కొద్ది మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు డివిజన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం కింద మిర్యాలగూడ డివిజన్‌లో 463 పోలింగ్ కేంద్రం నుంచి 490 పోలింగ్ కేర్మదం వరకు 28 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో డివిజన్‌లో 29,219 మంది ఓటర్లు ఓటు హక్కును నమోదు చేసుకోగా ప్రస్తుత ఎన్నికల్లో జనవరి 23 వరకు కేవలం 5108 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రైమరీ, హైస్కూల్‌లో తహసీల్దార్ ఆధ్వర్యంలో సమావేశాల నిర్వహణ, మండల, మున్సిపల్ స్థాయిలో అన్ని విద్యాసంస్థలు, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు నిర్వహించి పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సేవారంగాలైన డాక్టర్లు, బ్యాంకుల యూనియన్ల వారితో సమావేశం జరిపి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తోడ్పడాలని కోరనున్నట్లు తెలిపారు. పట్టభ్యద్రులందరు స్వచ్ఛందంగా ఫాం-18 ద్వారా ఆన్‌లైన్‌లో గాని, ఆఫ్‌లైన్‌లోగాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గౌతమిలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గౌతమి ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ పోరాడిన తీరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం యూత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జిల్లా కుశలవ, పాఠశాల డైరెక్టర్ కె సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం యాదగిరిలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో పేటీఎం కంపెనీ 32 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ 30 ఖాళీలు, ఉద్యోగ అర్హత పదవ తరగతి, నెలకు 15 వేల నుంచి జీతంతో పాటు ప్రత్యేక అలవంచ కల్పించనున్నట్లు తెలిపారు. గ్రూప్ లీడర్ రెండు పోస్టులు డిగ్రీ అర్హత కలిగి ఉండాలని ఎంపికైన వారికి 23 వేల శాలరీతో పాటు అలవెన్సు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కల యువకులు ఈనెల 25వ తేదీన జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో తమ బయోడేటా తో పాటు విద్యా అర్హతల సర్టిఫికెట్ తీసుకొని ఇంటర్వ్యూ హాజరుకావాలని కోరారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

వేసవికాలం సమీపిస్తుండడంతో తాగునీటి సమస్య లేకుండా చూడాలని నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ కొండూరు భవాని పవన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని 20 శాఖలలో అన్ని శాఖల అధికారులు మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం జరిగిన అభివృద్ధి పథకాలు, జరగవలసిన పనులు జరిగిన పనుల గురించి వివరించారు. కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలు విద్యుత్ అధికారి పనితీరులో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న గాలి దుమారానికి కరెంటు పోతుందన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీలు పూర్తిచేయాలని, అంగన్వాడి భవనాలు నిర్మాణంకానీ గ్రామాల్లో పూర్తి చేయాలని అధికారులకు, సర్పంచులకు ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. కళ్యాణ లక్ష్మి,రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇళ్లలో దరఖాస్ విషయంలో ఎలాంటి పైరవీలు చేసిన దళారులు సేకరించి ఆఫీస్కు వచ్చిన అలాంటి వారిని ప్రజలు నమ్మొద్దని అధికారులు కూడా తిరస్కరించాలని అధికారులకు సూచించారు. నేరుగా కల్యాణ్ లక్ష్మి స్వచ్ఛందంగా లబ్దిదారులు నేరుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయస్తం ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో సర్పంచులకు వీడ్కోలు తెలిపారు. మండలంలోని 34 మంది సర్పంచులకు శాల్వాలతో సన్మానం చేసి, ఎంపీటీసీలు ఎమ్మెల్యే వీడుకోలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గుండ్ల నర్సిరెడ్డి, ఎంపీడీవో ఎల్ రాజు, తహసీల్దార్ శంషుద్దీన్, ఎంపీ ఓ వెంకన్న అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



25న జాబ్ మేళా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పలు ప్రయివేటు కంపెనీలలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెలికాలర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ లు, జూనియర్ టెక్నీషియన్, జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్ ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 25న ఉదయం 10:30 కు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్ లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎన్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీల్లో వివిధ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, ఐటిఐ ఫిట్టర్, డిప్లమా మెకానికల్, బిఎస్సి కెమిస్ట్రీ, ఎంఎస్సీ ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్, ఫార్మాసిటికల్, ఇంటిగ్రేటెడ్, అనాలజిస్టికల్ కెమిస్ట్రీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ చదివిన 18 నుండి 35 ఏండ్లు కలిగిన అభ్యర్థులు బయోడేటాతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9951720856ను సంప్రదించాలని పేర్కొన్నారు.



ఎమ్మెల్యే కుంభంకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండ

ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఎఫ్ఎస్‌సీఏ) వలిగొండ నూతన కమిటీ సభ్యులు మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎఫ్ఎస్‌సీఏ కమిటీ అధ్యక్షులు కొండూరు బాలరాజు ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, మరియు కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని అందించి భవనం నిర్మించాలని కోరారు. అదేవిధంగా మండలంలో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఏ గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, కుంభం వెంకట్ పాపిరెడ్డి, బత్తిని సత్యనారాయణ, సుంకి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బత్తిని శేట్టయ్య, గంధమల్ల స్వామి రాజ్,కీర్తి రమేష్, కోశాధికారి కొండూరు భాస్కర్, కార్యదర్శిలు కాసుల వెంకటేశం, పబ్బు వెంకటరమణ, కూర శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి యానాల సత్యనారాయణ రెడ్డి,సాంస్కృతిక కార్యదర్శి ఎల్లంకి మురళి, ఆడిట్ కమిటీ సభ్యులు మురారి శెట్టి కృష్ణమూర్తి, కాసుల మధుసూదన్ పాల్గొన్నారు.

నేడు మండలానికి రానున్న మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, మండలంలోని మోదుగుంట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, కొరటికల్ గ్రామంలో పాఠశాల అదనపు గదిని ప్రారంభించేందుకు నేడు మండలానికి రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.



నేతాజీకి నివాళులర్పించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడూతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ గారి ఆశయాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఏరుకల సుదా, కౌన్సిలర్లు, ముఖ్యర్ల మల్లేష్ నాయకులు గుండ్లపల్లి భరత్ బబ్బురి శ్రీదర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టియల్ ఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు జడ్పిటిసి డాక్టర్ కుడుదుల నగేష్, జిల్లా పరిషత్తు ముఖ్యకార్య నిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు, టిపిఆర్ ఎంఈఏ రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ చంద్రమౌళి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారి

నవతెలంగాణ రాజాపేట



రాజపేటకు చెందిన బుడుమ ఆద్య అయోధ్య శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజాపేట లో సోమవారం నిర్వహించిన కలశాల ఊరేగింపు, పల్లకి సేవలు కార్యక్రమంలో చిన్నారి బుడుమ ఆద్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన తాత బుడుమ సత్యనారాయణ, నానమ్మ పద్మ, నాన్న నవీన్, అమ్మ దివ్య, బాబాయ్ లు నిశాంత్, యశ్వంతు, పిన్ని మానసలు ప్రత్యేక శ్రద్ధతో ఈ అయోధ్య ఆలయ నమూనాను తయారు చేశారు. తమ్ముడు అగస్త్య రామ్ బాల రాముని వేషాధారణ, అక్క ఆద్య అయోధ్య ఆలయ నమూనాతో అందరి మన్ననలు పొందారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

టీపీటీఎఫ్ 2024 క్యాలెండర్, డైరీలను జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచి బోధన అందించి జిల్లా విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ముందుండేలాగా ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మూసుకో వెంకట్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిపూర్ణాచారి ఉపాధ్యక్షులు బొక్క వెంకటరెడ్డి బయ్య లింగయ్య కార్యదర్శిలు ఎన్ కృష్ణ భగవత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, కర్నాటి శేఖర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఇటీవలే మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చింతల కిరణ్ కుటుంబ సభ్యులకు 25 వేలు నత్తి నరసింహ, కొమ్ము ఉషమ్మ కుటుంబ సభ్యులకు 10వేల చొప్పున కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని సర్పంచ్ బక్క స్వప్నశ్రీనాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగుళ్ల చంద్రయ్య పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం సత్తయ్య, చెక్క యాదయ్య సీనియర్ నాయకులు ఇస్తారి, లక్ష్మయ్య, బిక్షపతి, రమేష్, అంజయ్య, ప్రదీప్, జగన్, మల్లయ్య, సాయిబాబా, శ్రీకాంత్, గణేష్, సురేష్, వికాస్, మహేష్ వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

పాఠశాలలో నిబంధనలకు తిలోదకాలు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటలోని మంటిస్సోరి హై స్కూల్‌లో దాదాపు రెండు సంవత్సరాల నుండి యదేచ్ఛగా నిబంధనలకు తెలవధకాలు ఇస్తూ కరస్పాండెంట్ దశరథ ధనర్జన కొనసాగిస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మంగళవారం పేరెంట్స్ తెలిపిన వివరాల ప్రకారం బూట్లు, పుస్తకాలు, యూనిఫారం, అడ్డగోలు ఫీజులు, ఎస్ఎస్సి పరీక్ష ఫీజు పేరుతో ఎక్కువ వసూలు చేస్తూ ఫేక్ పేరెంట్స్ కమిటీ అడ్డుపెట్టుకొని జిల్లా అధికారులకు తప్పుడు ప్రచారాలు లాంటి అనేక పొరపాట్లను దశరథ కొనసాగిస్తూనే ఉన్నాడు. అదేమిటని ప్రశ్నిస్తే పేరెంట్స్ అని చూడకుండా ఆరోపణలను చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుకున్నాడు. ఈ విషయంపై డిఇఓకు గతంలో ఫిర్యాదు చేసిన కనీసం స్పందించకపోవడం పట్ల అనుమానం వస్తుందని పేరెంట్స్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి డిఈఓపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను ప్రతిఘటించండి

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు బొల్లగిరి కిరణ్ కుమార్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పాలకులు విద్యను ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేయడాన్ని విద్యార్థులు పోరాటాల ద్వారానే ప్రతిఘటించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు బొల్లగిరి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం నల్లగొండ పట్టణంలోని లెక్చరర్స్ భవనంలో 2వ రోజు జరిగిన ఆ సంఘం జిల్లా మహా సభల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం -2020 పేరుతో బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్లకు విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటు పరం చేసే విధంగా విద్యా విధానంలో మార్పులు తెస్తుందని దీనిని విద్యార్థులంతా ముక్తకంఠంతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కొండమల్లేపల్లి బాలికల గురుకుల విద్యాలయంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బొల్లగిరి అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా, వర్కటపు సైదులు జిల్లా ఉపాధ్యక్షులుగాబి.వినీత్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిగా, కన్నెబోయిన అంజిబాబు, జిల్లా కోశాధికారిగా, యు.సాయి, జిల్లా కమిటీ సభ్యులుగా కామ్రేడ్ బి.సుసేన, గడ్డం ధనుజ, రవి, నందిని లతో పాటు మరో ఇద్దరు కో ఆప్షన్ సభ్యులతో 11మందితో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

'ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోంది'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి మొదలుపెట్టిన భారత్ జొడో న్యాయ్ యాత్రని అస్సాం రాష్ట్రానికి రానివ్వకుండా అక్కడి బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గు చేటని, ప్రభుత్వం చర్యలను నిరంకుశ పాలనను తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు ఆలేరు పట్టణంలో మంగళవారం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై అస్సాం రాష్ట్ర బీజేపీ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కూరి సురేష్ గౌడ్, ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ,నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కర్రె అజయ్, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ శివశంకర్ ,జిల్లా యూత్ నాయకులు పర్రె రమేష్, దడిగ అనిల్, సుంకరి విక్రం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, భాస్కర్, శాగంటి కృష్ణ, బండపల్లి మహేష్ ,రవి ,మధు, భాస్కర్ ,ప్రవీణ్, జల్లి నాగరాజు, మధు, రవి, తోట రాము, వరప్రసాద్, మధు, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ సమావేశం

నవతెలంగాణ-రాజాపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ స్థాయి సమావేశం మంగళవారం మండల కేంద్రమైన రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించారు. చింతకింది మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. నరసింహారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బల్ల దామోదర్, ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, ఉపాధ్యక్షులు ఏ. యాదగిరి, కోశాధికారి వంగపల్లి మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు వంచ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి వల్లాల మధుసూదన్, సలహాదారులు విశ్వం పట్ల బాల్ రెడ్డి, బిర్రు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

భారత జాతికి ఆదర్శప్రాయుడు నేతాజీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి మంగళవారం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ ఘనంగా నిర్వహించారు.నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ పాల్గొన్నారు. నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు అత్తాపురం భూపాల్ రెడ్డి,మునుకుంట్ల నరసింహ గౌడ్, మల్కాజ్గిరి బాబు, బుర్ర ముత్యాలు గౌడ్, బొంతల రఘుపతి నేతాజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్,గోపనబోయిన నగేష్,పిల్లి ఎర్రయ్య, ఈడుద ల ఇంద్రసేన, మల్కాజ్గిరి గిరివర్ధన్,గుండ్ల అశోక్, నెల్లికంటి హరిప్రసాద్ బాబు,కేశవ్,అనిల్,శ్రీకాంత్, మధుసూదన్, శివకుమార్, శంకర్,దిలీప్,లింగస్వామి, విజయ్ కుమార్, సాయి నేత, శ్రీకాంత్, శివకృష్ణ తదితర యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు

రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు కోరారు మంగళవారం క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను రాజకీయాలతీతంగా పరిష్కరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలని చెప్పారు పట్టణ అధ్యక్షుడుగా నూకల వేణుగోపాల్ రెడ్డిని కొనసాగించాలని అలా చేయడంవల్ల పట్టణంలోని అన్ని వార్డులలో పార్టీ బలంగా ఉంటుందని తెలిపారు దీనిని తీర్మానించినట్టు చెప్పారు. ఈ తీర్మాన కాపీలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లకు అందజేయనున్నట్లు తెలిపారు.

నేతాజీ 127వ జయంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం గాంధీ బొమ్మ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టారు.ఇంత వరకూ వారి మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది అన్నారు.కార్యక్రమంలో ఈదులకంటి సురేందర్ రెడ్డి, దేశెట్టి దినకర్, కిషర్, గట్టు శ్రీహరీ,ముద్దం హరివర్ధన్ రెడ్డీ పాల్గొన్నారు.